# ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 306 | పేజీలు: 6 | వెల: రూ.3/- | శనివారం14 ఫిబ్రవరి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608


# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జోరు

## 66 మున్సిపాలిటీలు, 3 కార్పొరేషన్లలో విజయం

నల్లగొండ, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, పాలమూరు జిల్లాల్లో మెరుగైన ఫలితాలు

2,995 వార్డులు, డివిజన్లకు గాను 1,530కి పైగా స్థానాల్లో గెలుపు..

మెదక్‌తో పాటు హైదరాబాద్ శివార్లలో బీఆర్ఎస్ దూకుడు

13 పురపాలికలు, 781 వార్డులు,డివిజన్లలో గెలుపొందిన గులాబీ పార్టీ

కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లలో బీజేపీకి మెజారిటీ

రాష్ట్రవ్యాప్తంగా 36 మున్సిపాలిటీలతో పాటు 4 కార్పొరేషన్లలో హంగ్




**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలో హోరాహోరీగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసింది. అత్యధిక నగరపాలక, పురపాలక సంఘాలను కైవసం చేసుకుంది. కొన్ని చోట్ల స్వీప్ చేసింది. విపక్ష భారాస ఏ నగరపాలక సంస్థనూ గెలుచుకోలేకపోగా.. పురపాలక సంఘాల్లో కూడా ఓ మేరకు మాత్రమే ఫలితాలు సాధించింది. భాజపా ఏ కార్పొరేషన్‌లోనూ పూర్తి ఆధిక్యం సాధించలేకపోయినా.. కరీంనగర్‌లో మాత్రం స్వతంత్రుల మద్దతుతో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునే అవకాశం ఉంది. మిగిలిన ఆరు కార్పొరేషన్లలో మూడు చోట్ల కాంగ్రెస్ పూర్తి ఆధిక్యం సాధించగా, మరో మూడుచోట్ల ఇతరుల మద్దతుతో అధికారాన్ని దక్కించుకునే సూచనలున్నాయి. మొత్తం 116 పురపాలక ..మిగతా 2లో



## ప్రధాని కార్యాలయం సేవాతీర్థ్ ప్రారంభం

### రోడ్డుప్రమాద బాధితుల కోసం పిఎం రావత్ పథకం ప్రారంభం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం)**

ప్రధాన మంత్రి నూతన కార్యాలయ భవనం సేవా తీర్థ్‌ను శుక్రవారం ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇక నూతన కార్యాలయంలో తొలి రోజున ప్రధాని ఓ కొత్త సంక్షేమ పథకాన్ని ప్రారంభించారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సాయం అందించేందుకు పీఎం-రాహత్ పేరిట ఈ పథకాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు తొలి గంటలో వైద్య సాయం అందడం అత్యవసరం. ఈ సమయాన్ని గోల్డెన్ అవర్‌గా పిలుస్తారు. ఈ సమయంలో వైద్యం అందితే ప్రాణాపాయం చాలా వరకూ తగ్గిపోతుంది. ఇంతటి కీలక సమయంలో నిధుల కొరత కారణంగా వైద్యసేవల్లో జాప్యం జరగకూడదన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. పీఎం రాహత్ పథకంలో రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల మేర తక్షణ వైద్య సాయం అందుతుంది. కాబట్టి, ఆసుపత్రి వర్గాలు వెంటనే వైద్యం ప్రారంభించాల్సి ఉంటుంది. తమ వద్ద తగిన సౌకర్యాలు లేకపోతే ఆసుపత్రి యాజమాన్యం స్వయంగా అంబులెన్స్‌లో మరో ఆసుపత్రికి ..మిగతా 2లో

# ప్రజా పాలనకు పట్టం కట్టే తీర్పు

### ప్రతిపక్షాలు ఇకనైనా తప్పుడు ప్రచారం మానుకోవాలి

### రిఫరెండం అన్న భారాస బలమేంటో తేలిపోయింది

### 'పుర' ఫలితాలపై భట్టి, మంత్రి పొంగులేటి వ్యాఖ్యలు




**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం)**

మున్సిపాలిటీలు, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో ప్రజా పాలనకు ఓటర్లు పట్టం కడుతూ తీర్పు ఇచ్చారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ఆయన శుక్రవారం గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్ పాలనకు రిఫరెండమని, తాము సత్తా చాటుతామని బీరాలు పలికిన భారాస బలమేంటో ఈ ఫలితాలతో తేలిపోయిందని వారు వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు. ఎన్నికలు జరిగిన 116 మున్సిపాలిటీల్లో 'మున్సిపల్ ..మిగతా 2లో

# మా రెండేళ్ల పాలనకు ఈ ఫలితాలే నిదర్శనం

## సీఎం రేవంత్ రెడ్డి

### పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమానికి దక్కిన తీర్పుగా అభివర్ణన

### ప్రతి కార్యకర్తకు ఈ విజయాన్ని అంకితం ఇస్తున్నట్లు ప్రకటన

### ప్రతి మున్సిపాలిటీని అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని హామీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తమ రెండేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన బలమైన తీర్పు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని అందించిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రజా ప్రభుత్వ పాలనకు, పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమానికి, ప్రపంచస్థాయి ప్రణాళికలతో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఈ తీర్పు ద్వారా ప్రజలు సంపూర్ణ ఆమోదం తెలిపారని ఆయన శుక్రవారం పేర్కొన్నారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. వెలువడిన ఫలితాల ప్రకారం, 116 మున్సిపాలిటీలకు గాను 66 చోట్ల కాంగ్రెస్ జెండా ఎగురవేసింది. అలాగే 7 కార్పొరేషన్లలో 3 చోట్ల స్పష్టమైన ..మిగతా 2లో



## మున్సిపల్ ఎన్నికల్లో జనసేన బోణీ

### సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 14వ వార్డులో జయకేతనం



**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం)**
తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ బోణి కొట్టింది. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 14వ వార్డులో జనసేన అభ్యర్థి ఆరూరి విజయ సమీప ప్రత్యర్థిపై విజయకేతనం ఎగురవేశారు. ఈ విజయం జనసేన శ్రేణుల్లో మంచి ఉత్సాహాన్ని ..మిగతా 2లో

# బీజేపీ బలపడింది

**రామచందర్ రావు**

### హంగ్ వచ్చినా బీజేపీ ఎవరికీ మద్దతివ్వదని స్పష్టీకరణ

### తెలంగాణలో కచ్చితంగా అధికారంలోకి వస్తామని ధీమా

### 6 మున్సిపాలిటీల్లో బీజేపీ సింగిల్ లార్జెస్ట్ పార్టీ...

### కరీంనగర్, నిజామాబాద్ గెలుస్తున్నాం: రామచందర్ రావు



**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం)**

ఆరు మున్సిపాలిటీల్లో బీజేపీ సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించిందని, రెండు కార్పొరేషన్లు గెలుచుకోబోతున్నా మని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో బీజేపీ బలపడిందని అన్నారు. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించామని ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల్లో 250 వార్డుల్లో గెలిచామని పేర్కొన్నారు. కరీంనగర్, నిజామాబాద్ ..మిగతా 2లో

# నోళ్లు మూయించాం

### 750 వార్డులతో 30శాతానికి పైగా గెలిచాం

### అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం

### భవిష్యత్‌లో మరింత సమర్థంగా పనిచేస్తాం

### మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం)**
మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. అధికార పార్టీ సామ, దాన, భేద దండోపాయాలు ప్రయోగించినా ప్రజల మనసును ..మిగతా 2లో



# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జోరు

మొదటి పేజీ తరువాయి...

సంఘాలకు ఎన్నికలు జరగ్గా.. 66 చోట్ల హస్తం పార్టీ పూర్తి ఆధిక్యాన్ని సాధించింది. భారాస 13 స్థానాలను గెలుచుకోగా, భాజపాకు ఒక్క మున్సిపాలిటీ కూడా దక్కలేదు. 83 మున్సిపాలిటీల్లో ఆధిపత్యం తమకే దక్కబోతోందని అధికార పార్టీ ప్రకటించింది. ఈ ఫలితాలు కాంగ్రెస్‌లో ఉత్సాహాన్ని రెట్టింపు చేశాయి. ఈ ఎన్నికల ఫలితాలు నిదర్శనమంటూ ఆ పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు. మొత్తం 26 జిల్లాల్లో కాంగ్రెస్ హవా కొనసాగింది. ఉమ్మడి ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లోని మొత్తం మున్సిపాలిటీలు 'హస్త'గతమయ్యాయి. ఉమ్మడి నల్గొండ, కరీంనగర్ జిల్లాల్లో ఒక్కొక్కటి మినహా మిగిలిన స్థానాల్లోనూ ఆ పార్టీ విజయం సాధించింది. ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, రంగారెడ్డిలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్‌కే దక్కాయి.

**16నే అసలు లెక్క తేలేది..**

మొత్తం ఏడు కార్పొరేషన్లలోని మొత్తం 414 డివిజన్లలో కాంగ్రెస్‌కు 190, భాజపాకు 75, భారాసకు 60 దక్కాయి. మున్సిపాలిటీల్లోని 2581 వార్డులకు గాను.. 1347 చోట్ల కాంగ్రెస్ గెలిచి సత్తా చాటింది. భారాసకు 716, భాజపాకు 261 వార్డులు దక్కాయి. మజ్లిస్, సీపీఐ, సీపీఎం, స్వతంత్రులు, ఇతరులకు 257 వార్డులు వచ్చాయి. నగరపాలక సంస్థల్లో డీలా పడిన భారాసకు.. పురపాలక సంఘాల్లో గెలిచిన వార్డులు ఊరటనిచ్చాయి. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ.. గద్వాల జిల్లా వడ్డేపల్లి పురపాలికలో 10 స్థానాలకు గాను 8 చోట్ల గెలిచి సంచలనం సృష్టించింది. 116 మున్సిపాలిటీలను గాను 79 స్థానాల్లో పార్టీలకు స్పష్టమైన మెజారిటీ రాగా.. మిగిలిన 37 స్థానాల్లో హంగ్ ఏర్పడింది. అంతిమంగా ఈ నెల 16న ఏ పార్టీకి ఎన్ని పీఠాలు దక్కుతాయనేది తేలనుంది.

**ఫలించిన కాంగ్రెస్ ప్రచారవ్యూహం**

ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. నగరపాలికలను ఆనుకుని ఉన్న



జిల్లాల్లో పర్యటించారు. ప్రతి రోజు మంత్రులు, నేతలు, అభ్యర్థులతో టెలికాన్ఫరెన్స్, జూమ్ మీటింగుల ద్వారా అప్రమత్తం చేశారు. పార్టీ అభ్యర్థుల విజయానికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కార్యక్షేత్రంలోకి దూకారు. తమ రెండేళ్ల పాలనలో సాధించిన విజయాలు, అమలు చేసిన పథకాలపై విస్తృత ప్రచారం చేశారు. 2020 మున్సిపల్ ఎన్నికల్లో అతి తక్కువ సీట్లు పొందిన కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో తన బలాన్ని నిరూపించుకుంది. పురపాలికల్లో 52%వార్డులను సాధించింది.

**భారాస వెనకబాటు..**

ప్రతిపక్ష భారాస పార్టీ ఈ ఎన్నికల్లో బలం చాటేందుకు ఉత్సాహంగా రంగంలోకి దిగినా ప్రచారంలో వెనకబడింది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, హరీశ్‌రావులు కొన్ని ప్రాంతాల్లోనే ప్రచారం చేయగలిగారు. మిగిలినచోట్ల స్థానికుల నాయకులే ఆ బాధ్యతలు తీసుకున్నారు. పార్టీ నాయకులంతా ప్రభుత్వ వైఫల్యాలనే అస్త్రాలుగా చేసుకొని ప్రచారం చేసినా ఫలితం లేకపోయింది. ఉమ్మడి మెదక్, వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఆ పార్టీకి 13 మున్సిపాలిటీలు దక్కగా.. మరికొన్నిచోట్ల గట్టి పోటీ ఇచ్చింది. 27% మున్సిపల్ వార్డులను భారాస గెలుచుకుంది.

**భాజపా పోరాడినా..**

భాజపా కూడా ఈ ఎన్నికలను కీలకంగా భావించింది. తమకు పట్టున్న నగరాలు, పట్టణాల్లో బలాన్ని మరింత పెంచుకునేందుకు పోరాడింది. కిషన్‌రెడ్డి, సంజయ్ సహా పలువురు కేంద్ర మంత్రులు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడణవీస్ సైతం ఎన్నికల ప్రచారపర్వంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలనలో లోపాలు, కేంద్ర ప్రభుత్వపరంగా రాష్ట్రానికి చేస్తున్న సాయం గురించి వీరంతా విస్తృతంగా ప్రచారం చేసినా.. ఆ పార్టీకి పురపాలక ఎన్నికల్లో 10.10 శాతం వార్డులు మాత్రమే దక్కాయి.

**కాంగ్రెస్ గెలిచే మున్సిపల్ పీఠాలు**

నేరేడుచర్ల, హుజూర్‌నగర్, హాలియా, కోదాడ, సూర్యాపేట, దేవరకొండ, నందికొండ, చండూరు, చిట్యాల, భూత్పూర్, ధర్మపురి, భీమ్‌గల్, బిచ్కుంద, బాన్సువాడ, ఎల్లారెడ్డి, చొప్పదండి, సుల్తానాబాద్, చెన్నూరు, మంథని, హుస్నాబాద్, మరిపెడ, డోర్నకల్, నారాయణఖేడ్, సంగారెడ్డి, అందోలు-జోగిపేట, సదాశివపేట, రామాయంపేట, హుజూరాబాద్, కొల్లాపూర్, మద్దూరు, పెబ్బేరు, స్టేషన్ ఘన్‌పూర్, మధిర, అశ్వారావుపేట, ఇల్లెందు, ములుగు, ఆత్మకూరు, కల్వకుర్తి, వైరా, కల్లూరు, పరకాల, సత్తుపల్లి, ఆలేరు, యాదగిరి గుట్ట, నాగర్‌కర్నూల్, వనపర్తి, మిర్యాలగూడ, మక్తల్, కోస్గి, ఆర్మూర్, పెద్దపల్లి, చేవెళ్ల, శంకర్‌పల్లి, షాద్‌నగర్, కొడంగల్, కొత్తకోట, మోత్కూరు, ఏదులాపురం, లక్సెట్టిపేట, చౌటుప్పల్, భువనగిరి, నిర్మల్, నర్సంపేట, భూపాలపల్లి, కోరుట్ల, తాండూరు పురపాలికల్లో కాంగ్రెస్‌కు స్పష్టమైన ఆధిక్యం లభించింది.

**భారాస గెలిచే మున్సిపాలిటీలు**

గడ్డపోతారం, గుమ్మడిదల, అయిజ, ఇబ్రహీంపట్నం, తొర్రూర్, చేర్యాల, తిరుమలగిరి, ఆమనగల్లు, మూడు చింతలపల్లి, సిరిసిల్ల, తూప్రాన్, దుబ్బాక, గజ్వేల్ మున్సిపాలిటీలు భారాసకు దక్కాయి.

## ప్రజా పాలనకు
# పట్టం కట్టే తీర్పు

మొదటి పేజీ తరువాయి...

83 చోట్ల కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యం సాధించింది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం.. మేం 93 స్థానాల్లో గెలవబోతున్నాం. ఏడు మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగితే.. అయిదింటిని కాంగ్రెస్ గెలుచుకుంది. స్వతంత్రంగా గెలిచిన అభ్యర్థులు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. భారాస గాలి కబుర్లతో ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేసినా.. ప్రజలు ఎవరేంటో గమనించి విజ్ఞత ప్రదర్శించారు. 2024 నాటి లోక్‌సభ ఎన్నికల్లో తమకు బలముందని భారాస నాయకులు గొప్పలు చెప్పారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్, పంచాయతీ ఎన్నికలు కాంగ్రెస్ పాలనకు రిఫరెండం అంటూ ఆ పార్టీ నేతలు మాట్లాడారు. కానీ, ఏమైందీ.. అన్ని ఫలితాల్లో వారేంటో, వారి స్థానమేంటో ప్రజలు తేల్చేశారు. కాంగ్రెస్ వరుస విజయాలు సాధిస్తూనే ఉంది' అని భట్టి పేర్కొన్నారు. పొంగులేటి మాట్లాడుతూ.. 'మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ 73 శాతం స్థానాలను కైవసం చేసుకుంది. అర్బన్‌లో కాంగ్రెస్‌ను ఆదరించినందుకు ప్రజలకు ధన్యవాదాలు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని కొల్లగొట్టినా.. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి నెమ్మదిగా అభివృద్ధి వైపు నడిపిస్తున్నారు. పదేళ్లకు పైగా కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా.. రాష్ట్రానికి ఏమీ చేయలేదు. 85 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మున్సిపల్ ఎన్నికలు జరిగితే 65 నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌ను ప్రజలు విజయాలతో దీవించారు. ఈ ఫలితాలు మా బాధ్యతను మరింత పెంచాయి. ఇచ్చిన మాట తూచా తప్పకుండా పాటిస్తున్నాం. అందుకే ప్రజలు గెలిపించారు. కొత్తగూడెంలో కాంగ్రెస్, సీపీఐలది స్నేహపూర్వక పోటీ. ఇద్దరికీ సమానంగా సీట్లు వచ్చాయి. మిత్రపక్షాలను కలుపుకొని ముందుకుపోతాం. కాంగ్రెస్ మహావృక్షం. ఒక నాయకుడిని, నియోజకవర్గాన్ని బేరీజు వేసుకుని పార్టీ నడవదు. చిన్న కార్యకర్త నుంచి సీఎం వరకు వారి మనసులో మాట చెప్పే స్వేచ్ఛ కాంగ్రెస్‌లో ఉంది' అని పొంగులేటి పేర్కొన్నారు.




## మా రెండేళ్ల పాలనకు
# ఈ ఫలితాలే నిదర్శనం

మొదటి పేజీ తరువాయి...


మెజారిటీ సాధించగా, మరో కార్పొరేషన్‌లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాని మరో 37 మున్సిపాలిటీలలో కూడా పీఠాలను కైవసం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ చారిత్రక విజయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఎక్స్' వేదికగా స్పందించారు. "లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తల అవిశ్రాంత శ్రమకు దక్కిన ఫలితమే ఈ విజయం. పార్టీ పట్ల వారికి ఉన్న అపారమైన అభిమానానికి ఇది నిలువుటద్దం. పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. ఈ గెలుపు తమ బాధ్యతను మరింత పెంచిందని సీఎం అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి, పారదర్శక పాలనకు తాము పునరంకితం అవుతున్నామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎన్నికల్లో ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రతి మున్సిపాలిటీని, ప్రతి కార్పొరేషన్‌ను అభివృద్ధి పథంలో నడిపించి చూపిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ ఫలితాలు ప్రభుత్వ పనితీరుకు ప్రజలు ఇచ్చిన సానుకూల తీర్పుగా రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు.

# నోళ్లు మూయించాం

మొదటి పేజీ తరువాయి...

గెలుచుకోలేకపోయింది. స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారు. బీఆర్ఎస్‌పై ఏదేదో మాట్లాడిన వారి నోళ్లు మూత పడేలా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి అంత నమ్మకం ఉంటే పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలి. ప్రధాన ప్రతిపక్షంగా మేము సఫలమయ్యాం, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతున్నాం. అందుకే ప్రజల నుంచి మాకు మద్దతు లభిస్తోంది. ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఎన్నికల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది. అధికార పార్టీ 80-90శాతం గెలిస్తేనే గెలుపు అవుతుంది. స్థానిక ఎన్నికలు కాబట్టే స్థానికంగానే ప్రచారం చేశాం. పనితీరు బాగా ఉంటే ప్రజలు ఆదరిస్తారని కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికారులలు, అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ గెలిచిందే తప్ప నిజమైన విజయం కాదన్నారు. డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచిందని ఆరోపించారు. ప్రజల మనసు గెలుచుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. మా విజయంతో కాంగ్రెస్ నాయకుల నోళ్లు మూతపడ్డాయన్నారు. 2,581 మున్సిపల్ వార్డులలో ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ 750 వార్డులు గెలిచింది. ఈ ఎన్నికల్లో కూడా 30 శాతానికి పైగా సీట్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం 40 శాతానికి పైగా ఓటు బ్యాంకు సాధించామని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొంటామన్నారు. బీజేపీని నిలువరించేందుకు సింగరేణి ప్రాంతంలో సీపీఐతో కలిసి పోరాడామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ సింగరేణి గొంతు కోస్తున్నాయని మండిపడ్డారు. సింగరేణిలో జరిగిన అవినీతిని ఆధారాలతో బయటపెడితే బీజేపీ సీఎం రేవంత్ రెడ్డిని ఎందుకు కాపాడుతుందో తెలియడం లేదన్నారు.సింగరేణిలో జరుగుతున్న అరాచాకాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. సింగరేణిని కాపాడుకునేందుకు బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలన్నారు. హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల ఫలితాలు ఎలా ఉంటాయో వేచి చూడాలన్నారు. రేవంత్ రెడ్డికి గుణపాఠం చెప్పే రోజులు త్వరలోనే వస్తాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో సైనికుల్లా పోరాటం చేసిన బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, సోషల్ మీడియాలో అండగా నిలబడ్డ తమ్ముళ్లకు, చెలెలకు, ఓటేసిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తామని కేటీఆర్ తెలిపారు. దాదాపు 700-800 వార్డుల్లో గెలుస్తామని భావించాం. 15 మున్సిపాలిటీల్లో మేం స్పష్టంగా గెలిచాం. మరో 37 మున్సిపాలిటీల్లో మాకు మంచి ఫలితాలు వచ్చి.. హంగ్ పరిస్థితి ఉంది. మా కార్యకర్తలు వీరోచితంగా పోడారు. గద్వాలలో ఒక వార్డులో నాలుగు సార్లు రీకౌంటింగ్ నిర్వహించారు. వర్ధన్నపేటలో పలుమార్లు రీకౌంటింగ్ చేయడంతో అక్కడ మా కార్యకర్తలు ధర్నా చేస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 2020లో మున్సిపల్ ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ 122, కాంగ్రెస్ 4, భాజపా, 2, ఎంఐఎం 2 చోట్ల గెలిచాయి. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 30శాతానికిపైగా వార్డులు గెలిచింది. మొత్తం మీద మంచి ఫలితాలు వచ్చినట్టు భావిస్తున్నాం. కొన్ని చోట్ల కాంగ్రెస్ పార్టీ అధికారులను అడ్డంపెట్టుకుని విజయం సాధించింది.. డబ్బు, మద్యం పంపిణీ చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడింది. అధికార పార్టీ ఎన్ని అక్రమలు చేసినా.. ధైర్యంగా బీఆర్ఎస్‌కు ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు. సింగరేణి బొగ్గు కుంభకోణం బయటపెట్టిన తర్వాత కేతన్‌పల్లి మున్సిపాలిటీలో సీపీఐ కూడా మాతో కలిసి వచ్చింది. దీంతో అక్కడ విజయం సాధించాం. హంగ్ ఏర్పడిన చోట.. ఛైర్మన్ పీఠాలు కైవసానికి కాంగ్రెస్ అప్పుడే బేరసారాలు, కొనుగోళ్లు మొదలు పెట్టింది. కాంగ్రెస్, భాజపా రెండూ కుమ్మక్కయ్యాయి. సింగరేణిలో జరుగుతున్న అరాచకాలకు అడ్డుకట్ట వేయాలంటే సీపీఐ మాతో కలిసి రావాలి. కాంగ్రెస్, భాజపాను ఎండగట్టేందుకు కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐకి మద్దతిస్తాం. సీపీఐ నేత కూనంనేని సాంబశివరావుకు ఫోన్ చేసి ఇదే విషయం చెప్పా. కాంగ్రెస్, భాజపాను ఎదుర్కొనే శక్తి బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందని, కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ప్రజలు భావిస్తున్నారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తాం. కలిసొచ్చే తటస్థులను కలుపుకొని పోయేందుకు సిద్ధంగా ఉన్నాం అన్నారు.



## ప్రధాని కార్యాలయం
# సేవాతీర్థ్ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి...

పంపించాలి. బాధితుడు డిశ్చార్జ్ అయ్యాక ఆసుపత్రి యాజమాన్యాలు సంబంధిత ప్యాకేజీల మేరకు బిల్లులను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇక గ్రామీణ మహిళల స్వావలంబన కోసం గతంలో ప్రారంభించిన లఖ్‌పతీ దీదీ పథకాన్ని కేంద్రం మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నిశ్చయించింది. గ్రామీణ మహిళలు ఏటా సగటున రూ.లక్ష ఆదాయం సంపాదించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ దిశగా మహిళలకు పలు రంగాల్లో కేంద్రం శిక్షణ ఇస్తోంది. ఈ పథకం కింద ఇప్పటికే సుమారు 3 కోట్ల మంది మహిళలు తమ కుటుంబ సగటు ఆదాయాన్ని రూ.లక్షకు పెంచుకోగలిగారు. నిర్దేశిత సమయానికంటే ముందే ప్రభుత్వం ఈ లక్ష్యాన్ని చేరుకుంది. ఈ నేపథ్యంలో లఖ్‌పతీ దీదీల సంఖ్యను 2029 మార్చ్ నాటికి తొమ్మిది కోట్లకు చేర్చేలా కొత్త లక్ష్యాన్ని ప్రధాని నిర్దేశిరచారు. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.


# బీజేపీ బలపడింది

మొదటి పేజీ తరువాయి...

బీజేపీ బలపడిందని అన్నారు. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించామని ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల్లో 250 వార్డుల్లో గెలిచామని పేర్కొన్నారు. కరీంనగర్, నిజామాబాద్ మున్సిపాలిటీలను కైవసం చేసుకోబోతున్నామని వ్యాఖ్యానించారు. నారాయణపేట, ఆదిలాబాద్, రాయికల్ వంటి మున్సిపాలిటీల్లో బీజేపీ వారే ఛైర్మన్లు అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఎక్స్ అఫిషియో, స్వతంత్ర అభ్యర్థుల మద్దతుతో ఛైర్మన్ పదవులు దక్కించుకుంటామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తాము ఆశించిన మేర ఉన్నాయని, కొన్ని జిల్లాల్లో మాత్రం ఆశించిన ఫలితాలు రాలేదని అన్నారు. త్రిముఖ పోరులో బీజేపీకి కొంత నష్టం జరిగిందని రామచందర్ రావు అన్నారు. అనేక చోట్ల హంగ్ వచ్చిందని తెలిపారు. ఇవి కాంగ్రెస్ పార్టీకి సానుకూల ఫలితాలు కావని అభిప్రాయపడ్డారు. బీజేపీని ఓడించడానికి పలు చోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు కలిసి పనిచేశాయని ఆరోపించారు. అందుకే బీఆర్ఎస్ అన్ని సీట్లు గెలుచుకోగలిగిందని అన్నారు. హంగ్ వచ్చినా బీజేపీ ఎవరికీ మద్దతు ఇవ్వదని స్పష్టం చేశారు. హైదరాబాద్ ప్రజలు ఆ మూడు పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో బీజేపీ బలంగా ఉందని రామచందర్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు బీజేపీని విశ్వసిస్తున్నారని, తాము కచ్చితంగా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. తాము ఎవరికీ మద్దతు ఇచ్చేది లేదని, తమకు మద్దతు ఇస్తామంటే తీసుకుంటామని స్పష్టం చేశారు.

# చిట్యాలలో ట్రాన్స్‌జెండర్ విజయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం)**




రాష్ట్రంలో రెండు కార్పోరేష న్‌లు, 116 మున్సిపాలి టీలకు ఇటీవల పోలింగ్ జరిగింది. ఇవాళ కౌంటింగ్ నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల ఫలితాల్లో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. నల్గొండ జిల్లాలోని చిట్యాల మున్సిపాలిటీలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన ఓ ట్రాన్స్‌జెండర్ విజయం సాధించారు. ట్రాన్స్‌జెండర్ శ్వేత సుధాకర్ చిట్యాల మున్సిపాలిటీలోని 1వ వార్డు నుంచి బరిలో దిగారు. ఎన్నికల ప్రచారంలో శ్వేత సుధాకర్ వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా సుధాకర్ ఇచ్చిన హామీలు ఓటర్లను ఆకట్టుకున్నాయి. దాంతో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను కాదని ఓటర్లు శ్వేత సుధాకర్‌ను గెలిపించుకున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో జనసేన బోణీ

మొదటి పేజీ తరువాయి...

నింపింది. పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నేరుగా ప్రచారంలో పాల్గొనకపోయినా, స్థానిక నాయకత్వం, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చేసిన కృషి ఈ గెలుపుకు కీలకంగా నిలిచింది. ముఖ్యంగా యువత, మార్పు కోరుకునే ఓటర్లు జనసేన వైపు మొగ్గు చూపినట్టు తెలుస్తోంది. తెలంగాణలో బలపడాలని చూస్తున్న జనసేనకు ఈ విజయం ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. నేరేడుచర్లలో జనసేన కార్యకర్తల్లో ఇప్పుడు కొత్త ఉత్తేజం కనిపిస్తోంది. మొత్తం 200కు పైగా స్థానాల్లో పోటీ చేసిన జనసేనకు ఈ మొదటి గెలుపు మంచి ఊపునిస్తోంది.

# కాలనీలలో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్దపీట: ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

**బుద్వేల్, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ప్రజలకు మౌళిక సదు పాయాలు కల్పించడానికి పెద్ద పీట వేస్తున్నామని ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ తెలిపారు. శుక్రవారం రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్, సాయి క్రిష్ణకాలనీ, న్యూ గ్రీన్ సిటీలలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. బుద్వేల్ బస్తీలోని పెట్రోల్ బంకు నుంచి కిస్టమ్మ గుట్ట రోడ్డు వరకు రూ. 1.38 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు, న్యూ గ్రీన్ సిటీలో రూ.49 లక్షలతో చేపట్టనున్న రోడ్డు పనులకు, కాలనీలో రూ.15.20 లక్షలతో చేపట్టనున్న రోడ్డు పనులకు ఆయన శుక్రవారం శంకు స్థాపనలు చేశారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి ఎంతగానో కృషి చేస్తున్నామని తెలిపారు. కాలనీలలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చినట్లయితే వాటిని వెంటనే పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రాబోయే రోజులలో రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా ఉండేటట్లు అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయి లో ఎప్పటికప్పుడు


బుద్వేల్ లో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

పరిశీలించాలన్నారు. పనులు సరిగ్గా చేయని కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వవద్దన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కె ఎస్ దయానంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పలుగుచెరువు మహేశ్. రగడంపల్లి శ్రావణ్, బొక్క ప్రభాకర్ రెడ్డి, టి సంతోష్ గౌడ్, ఆర్. దేవేందర్ గౌడ్, అనుముల జాన్ పాల్, పెంద్యాల శ్రీధర్, పుంజాల శ్రీనివాస్ గౌడ్, ఆనంద్ గౌడ్, నందిగామ నర్సింహ్మా, ఎం శ్రీనివాస్, పంబాల రాజు, కాలనీల నాయకులు అర్వింద్, బి.శ్రీనివాస, మల్లేశ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, పెంద్యాల సాయి మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల పురపోరులో విజేతలు వీరే

## కట్టుదిట్టంగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణ.... గద్వాల మున్సిపాలిటీలో హంగు





గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి13(ప్రభాత ఉదయం)జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మున్సిపాలిటి ఎన్నికల్లో భాగంగా శుక్రవారం కౌంటింగ్ ప్రక్రియ కొనసాగింది మొత్తం 37 వార్డులకు ఎన్నికలు జరగ్గా, 16 వార్డులను కాంగ్రెస్ సొంతం చేసుకుంది. బీఆర్ఎస్ 11, బీజేపీ 7, ఇతరులు 3 వార్డులో గెలుపొందారు.

గద్వాల మున్సిపల్ ఎన్నికల్లో 1వ వార్డు కౌన్సిలర్ గా బీఆర్ఎస్ అభ్యర్థి చిన్నరాముడు గెలుపొందారు. 2వ వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మీ నర్సమ్మ, 3వ వార్డు కౌన్సిలర్ గా నాగులు యాదవ్(కాంగ్రెస్)

4వ వార్డు కౌన్సిలర్ గా లలిత(కాంగ్రెస్), 5వ వార్డు కౌన్సిలర్ గా చిన్న సంటెన్న (బీఆర్ఎస్), 6వ వార్డు కౌన్సిలర్ గా షాలన్న(బీజేపీ), 7వ వార్డు కౌన్సిలర్ గా టిఎన్ ఆర్ జగదీష్(బీఆర్ఎస్), 8వ వార్డు కౌన్సిలర్ గా వెంకటమ్మ(కాంగ్రెస్), 9వ వార్డు కౌన్సిలర్ గా రామలింగేశ్వర కాంమ్లే(కాంగ్రెస్), 10వార్డు కౌన్సిలర్ గా అలియా బేగం(కాంగ్రెస్), 11వ వార్డు కౌన్సిలర్ గా సయుక్త అంజుమ్ (కాంగ్రెస్), 12వ వార్డు కౌన్సిలర్ గా లలిత(బీఆర్ఎస్), 13వ వార్డు కౌన్సిలర్ గా కుమ్మరి శ్రీనివాసులు( బీజేపీ), 14వ వార్డు కౌన్సిలర్ గా శంకర్( కాంగ్రెస్), 15వ వార్డు కౌన్సిలర్ గా రేష్మా(,ఏఐఎంఐఎం), 16వ వార్డు కౌన్సిలర్ గా వేదావతి(కాంగ్రెస్), 17వ వార్డు కౌన్సిలర్ గా మానస(బీజేపీ), 18వవార్డు కౌన్సిలర్ గా సులోచనమ్మ(కాంగ్రెస్), 19వ వార్డు కౌన్సిలర్ గా రామాంజనేయులు(బీజేపీ), 20వ వార్డు కౌన్సిలర్ గా టి.నర్సింహులు(బీఆర్ఎస్), 21వ వార్డు కౌన్సిలర్ గా పులిపాటి వెంకటేష్(బీఆర్ఎస్), 22వ వార్డు కౌన్సిలర్ గా లత(కాంగ్రెస్), 23వ వార్డు కౌన్సిలర్ గా అనిత(బీఆర్ఎస్), 24వ వార్డు కౌన్సిలర్ గా గువ్వల గోపాల్(బీఆర్ఎస్), 25వ వార్డు కౌన్సిలర్ గా మోహన్ యాదవ్ (బీఆర్ఎస్), 26వ వార్డు కౌన్సిలర్ గా కృష్ణవేణి (బీజేపీ), 27వ వార్డు కౌన్సిలర్ గా గోవింద్(కాంగ్రెస్),28వ వార్డు కౌన్సిలర్ గా చంద్రశేఖర్(కాంగ్రెస్), 29వ వార్డు కౌన్సిలర్ గా కరాటే సత్యం(స్వతంత్ర), 30వ వార్డు కౌన్సిలర్ గా చంద్రశేఖర్(బీజేపీ), 31వ వార్డు కౌన్సిలర్ గా బంగి ప్రియాంక(కాంగ్రెస్), 32వ వార్డు కౌన్సిలర్ గా ముత్యాల లక్ష్మీ(స్వతంత్ర), 33వ వార్డు కౌన్సిలర్ గా జయలక్ష్మీ(కాంగ్రెస్), 34వ వార్డు కౌన్సిలర్ గా రామలక్ష్మీ(బీజేపీ), 35వ వార్డు కౌన్సిలర్ గా బాబర్ (కాంగ్రెస్), 36వ వార్డు కౌన్సిలర్ గా కె.సునీత(బీఆర్ఎస్), 37వ వార్డు కౌన్సిలర్ గా మంజులారాణి(బీఆర్ఎస్) విజయం సాధించారు.

**కట్టుదిట్టంగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణ.**

మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో కట్టుదిట్టంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం గద్వాల మున్సిపాలిటీకి సంబంధించిన కౌంటింగ్ కేంద్రంగా గోనుపాడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఎంపిక చేయడంతో ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అక్కడ పర్యవేక్షించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమును తెరచి బ్యాలెట్ బాక్సను నిర్దేశిత కౌంటింగ్ హాల్స్కు తరలించారు. కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు తమకు కేటాయించిన వార్డుల వారీగా ఆయా వార్డులకు పోటీ చేయు అభ్యర్థుల, ఏజెంట్ల సమక్షంలో మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కించారు. అనంతరం సాధారణ బ్యాలెట్ పేపర్స్ కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించారు. కలెక్టర్, ఎస్పీతోపాటు ఎన్నికల జనరల్ పరిశీలకులు చంద్రశేఖర్ రెడ్డి, అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్ని హాల్స్ ను పలుమార్లు తిరుగుతూ కౌంటింగ్ ను పరిశీలించారు. ప్రతి వార్డులో పోలింగ్ స్టేషన్ల వారీగా వచ్చిన బ్యాలెట్ పేపర్లను మొదట 25 చొప్పున కట్టలు కట్టి ఉంచారు. అనంతరం ఆయా అభ్యర్థుల వారీగా ఓట్ల లెక్కింపు చేపట్టారు. 1000 ఓట్లకు ఒక రౌండుగా పేర్కొంటూ రెండు రౌండ్లలో అన్ని వార్డుల బ్యాలెట్ పేపర్స్ లెక్కింపు పూర్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ గద్వాల మున్సిపాలిటీకి సంబంధించి 37 వార్డుల బ్యాలెట్ బాక్స్ లను లెక్కించేందుకు ఆరు హాల్స్ ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బ్యాలెట్ పేపర్స్ లెక్కించేందుకు వార్డుకు ఒక్కో టేబుల్ చొప్పున 37 టేబుల్స్, ఇతర కౌంటింగ్ సామాగ్రిని అందుబాటులో ఉంచామన్నారు. కౌంటింగ్ ప్రక్రియను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా చేసినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, పటిష్ట పోలీసు బందోబస్తు నియమించినట్లు పేర్కొన్నారు. లెక్కింపు పూర్తయ్యాక కలెక్టర్ బి. ఎం. సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, ఎన్నికల జనరల్ పరిశీలకులు చంద్రశేఖర్ రెడ్డి, అదనపు కలెక్టర్ నర్సింగరావు సమక్షంలో పలువురు గెలుపొందిన అభ్యర్థులకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, ఇతర ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు నివాసంలో గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికల్లో

# గెలుపొందిన 15 అభ్యర్థులతో సమావేశం

**పటాన్ చెరు, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం):**


పటాన్ చెరు నియోజకవర్గం గడ్డపోతారం మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మెజారిటీ సాధించిన సందర్భంగా ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఏమ్మెల్సీ శంభిపూర్ రాజు నివాసంలో గెలుపొందిన అభ్యర్థులకు సత్కారం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల ఇంచార్జిగా వ్యావహరించి గడ్డపోతారం మున్సిపాలిటీ లో మొత్తం 18 వార్డులకు గాను 14 మంది బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందగా, ఏమ్మెల్సీ సమక్షంలో ఇండిపెండెంట్ 18వ వార్డు అభ్యర్థి పోతారం సతీష్ ముదిరాజ్ బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. దీంతో మొత్తం గడ్డపోతారం మున్సిపల్ లో బిఆర్ఎస్ సభ్యుల సంఖ్య 15 కు చేరింది. గెలిచిన కౌన్సిలర్లను అభినందించి ఏమ్మెల్సీ శంభిపూర్ రాజు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ,జిన్నారం మాజీ ఎంపీపీ కొలన్ రవీందర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ లు పులిగిల్ల ప్రకాష్ చారీ,రవీందర్, సురేందర్ గౌడ్,నీరుడి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.


పీడీపీ చౌరస్తాలో రోడ్డు వెడల్పు, నీరు ఆగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆలోచనలు చేస్తున్న అధికారులు

# శివరాంపల్లి ఎన్పీఏ స్కూల్, బాబుల్ రెడ్డి నగర్ ప్రాంతాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలి

**బుద్వేల్, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం)**

శివరాంపల్లిలోని నేషనల్ పోలీస్ అకాడమీ వద్ద గల కేంద్రీయ విద్యాలయం, బాబుల్ రెడ్డి నగర్ ప్రాంతాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని, ప్రధాన జంక్షన్లలో వరద నీరు నిల్వకుండ పనులు చేపట్టాలని, మన్మోహన్ సింగ్ ఫ్లైఓవర్ నుంచి ఆరాంఘర్ వరకు ఫుట్ పాత్ లు నిర్మించాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీహెచ్ రాజు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చారు. శుక్రవారం చార్మినార్ జోన్ ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే, రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, జీహెచ్ఎంసీ ఎస్ఈ నరేందర్ గౌడ్ లతో కలసి ఆయన పీడీపీ చౌరస్తా తో పాటు శివరాంపల్లి, ఆరాంఘర్ చౌరస్తాలను పరిశీలించారు. చౌరస్తాలలో వరద నీరు నిలుస్తున్న ప్రాం తాల గురించి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీహెచ్ రాజు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఆరాంఘర్ రాందేవ్ బాబా దేవాలయం సమీపంలో వరద నీరు వెళ్లడానికి ఔట్ లెట్ సౌకర్యం కల్పించాలన్నారు. శివరాంపల్లి నుంచి ఆరాంఘర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపటాలన్నారు. ఆరాంఘర్ చౌరస్తా నుంచి బస్ స్టాప్ ను తీసి వేసి దూర ప్రాంతానికి మార్చాలన్నారు.



# నేడు రాజేంద్రనగర్, కిస్మత్ పూర్, మైలార్‌దేవ్‌పల్లిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాజేంద్రనగర్/బండ్లగూడ, ఫిబ్రవరి 13(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమత్ లో నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం దుర్గాప్రసాద్ తెలిపారు. శనివారం ఉదయం 14:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు బాసిత్ బాబా ఫీడర్ , జలాల్ బాబా ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన బాసిత్ బాబా, ఎంఎం పహాడి, కుంటా, ఐఎంఎడి నగర్, సులేమాన్ నగర్, నరసింహ రెడ్డి, అక్బర్ హిల్స్, చింతల్మెట్ పరిసర ప్రాంతాలు. నాయుడు కాలనీ ఫీడర్లు ,వోన్‌బే కాలనీ ఫీడర్ మినార్ నిర్వహణ కోసం 2.30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు నాయుడు కాలనీ, ఉప్పర్‌పల్లి, వోంబే కాలనీ, సన్‌రైజ్ హోమ్స్, వాంబే కాలనీ, గియుతం నగర్ ప్రీతం కాలనీ, ఫోర్ట్‌వ్యూ కాలనీ రోడ్ విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు

**మైలార్ దేవ్ పల్లిలో...**

మైలార్దేవపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని

గ్రీన్విచ్ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 11 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జహంగీరాబాద్, , క్రిస్టల్ టౌన్, మిలత్ నగర్ లలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**కిస్మత్పూర్ లో..**

కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో మరమ్మత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ మల్లేష్ రాజు తెలిపారు. సెక్షన్ పరిధిలో

ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 01:30 వరకు సరస్వతి పీఠం, భాష్నీ కాలనీ, శ్రీరి ఎన్‌క్లేవ్, శ్రీనివాసం ఎన్‌క్లేవ్, ధాత్రి లేఅవుట్, ఆనంద్‌నగర్, కృష్ణనగర్, శివాజీ యూత్ బిల్డింగ్, బండ్లగూడ జాగీర్, పోచమ్మ ఆలయం, వికాస్ నగర్ మొదలైన ప్రాంతాలు, విద్యాపీఠం ఫీడర్ లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని నిర్వహణ ,చెట్ల నరికివేత పనుల కోసం సరఫరా నిలిపివేస్తున్నట్లు అసిస్టెంట్ ఇంజనీర్ ఎ. మల్లేష్ రాజ్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ సరఫరా అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# ముగిసిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు

## అధికార కాంగ్రెస్‌కు పోటీ ఇచ్చిన బిఆర్ఎస్

## అత్యధిక స్థానాలతో ముందున్న కాంగ్రెస్

హైదరాబాద్, ఫిబ్రవరి13(ప్రభాత ఉదయం)

**మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి తెలంగాణ వ్యాప్తంగా ఓట్ల లెక్కింపు పక్రియ శుక్రవారం సాయంత్రం ముగిసింది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుకుంది. మొత్తం 116 మున్సిపాలిటీల్లో ప్రధాన పోరు అధికార కాంగ్రెస్.. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీల మధ్య నెలకొందని పలితాలను పరిశీలిస్తే అర్థమవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసింది. ఉమ్మడి జిల్లాల వారీగా మున్సిపాలిటీల్లో ఆయాపార్టీల విజయం పరిశీలిస్తే...**





ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆలేరు ( వార్డుల సంఖ్య:12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 3, బీజేపీ 2, ఇతరులు 0), భువనగిరి ( వార్డుల సంఖ్య: 35) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 22, బీఆర్ఎస్ 4, బీజేపీ 4, ఇతరులు 5), చౌటుప్పల్ ( వార్డుల సంఖ్య: 20) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 3, బీజేపీ 3, ఇతరులు 1),మోత్కూరు ( వార్డుల సంఖ్య:12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 3, బీజేపీ 0, ఇతరులు 1),పోచంపల్లి ( వార్డుల సంఖ్య:13) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 5, బీజేపీ 1,ఇతరులు 1), యాదగిరి గుట్ట ( వార్డుల సంఖ్య:12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 1, బీజేపీ 2, ఇతరులు 1),హుజూర్‌నగర్ ( వార్డుల సంఖ్య: 28) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 19, బీఆర్ఎస్ 4, బీజేపీ 0, ఇతరులు 5),కోదాడ ( వార్డుల సంఖ్య: 35) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 26, బీఆర్ఎస్ 3, బీజేపీ 0, ఇతరులు 6), నేరేడుచర్ల ( వార్డుల సంఖ్య: 15): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 9, బీఆర్ఎస్ 5, బీజేపీ 0, ఇతరులు 1),సూర్యాపేట (వార్డుల సంఖ్య: 48) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 31, బీఆర్ఎస్ 13, బీజేపీ 1, ఇతరులు 3),తిరుమలగిరి (వార్డుల సంఖ్య: 15) : బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 5, బీఆర్ఎస్ 10, బీజేపీ 0, ఇతరులు 0),చండూర్ ( వార్డుల సంఖ్య: 10) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 3, బీజేపీ 0, ఇతరులు 1).,చిట్యాల ( వార్డుల సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 9, బీఆర్ఎస్ 2, బీజేపీ 0, ఇతరులు 1).దేవరకొండ ( వార్డుల సంఖ్య: 20) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 6, బీజేపీ 1, ఇతరులు 2).హాలియా (వార్డుల సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 1, బీజేపీ 0, ఇతరులు 0).
మిర్యాలగూడ ( వార్డుల సంఖ్య: 48): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 31, బీఆర్ఎస్ 14, బీజేపీ 1, ఇతరులు 2).
నందికొండ (వార్డుల సంఖ్య: 12): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 1, బీజేపీ 0, ఇతరులు 0).

ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీకి ఈ జిల్లా కంచుకోట. ఈ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ.. అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇచ్చింది. పలు మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ పార్టీ తన సత్తా చాటింది. జిల్లాలో 10 మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ జెండా రెపరెపలాడింది. చేర్యాల ( వార్డులు సంఖ్య: 12 ): బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 5, బీఆర్ఎస్ 7, బీజేపీ 0, ఇతరులు 0).,దుబ్బాక ( వార్డులు సంఖ్య: 20) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 4, బీఆర్ఎస్ 11, బీజేపీ 2, ఇతరులు 3).,గజ్వేల్ ( వార్డులు సంఖ్య: 20) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 11, బీజేపీ 1, ఇతరులు 1).,హుస్నాబాద్ ( వార్డులు సంఖ్య: 20): కాంగ్రెస్. ( కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 4, బీజేపీ 0, ఇతరులు 0).అందోలు - జోగిపేట ( వార్డులు సంఖ్య: 20) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 3, బీజేపీ 0, ఇతరులు 1).గడ్డపోతారం ( వార్డులు సంఖ్య: 18) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 3, బీఆర్ఎస్ 14, బీజేపీ 0, ఇతరులు 1).,గుమ్మడిదల ( వార్డులు సంఖ్య: 22) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 4, బీఆర్ఎస్ 15, బీజేపీ 2, ఇతరులు 1).,ఇంద్రేశం (వార్డులు సంఖ్య: 18) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 9, బీజేపీ 2, ఇతరులు 1).,ఇస్నాపూర్ ( వార్డులు సంఖ్య: 26) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 12, బీజేపీ 0, ఇతరులు 4).
జిన్నారం ( వార్డులు సంఖ్య: 20) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 8, బీజేపీ 4, ఇతరులు 2).
కోహిర్ (వార్డులు సంఖ్య: 16) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 5, బీజేపీ 1, ఇతరులు 2).
నారాయణ్‌ఖేడ్ (వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 3, బీజేపీ 1, ఇతరులు 0)
సదాశివపేట్ ( వార్డులు సంఖ్య: 26) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 17, బీఆర్ఎస్ 7, బీజేపీ 1, ఇతరులు 1).
సంగారెడ్డి ( వార్డులు సంఖ్య: 38) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 22, బీఆర్ఎస్ 10, బీజేపీ 2, ఇతరులు 4).
జహీరాబాద్ ( వార్డులు సంఖ్య: 37) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 15, బీజేపీ 3, ఇతరులు 5)
మెదక్ ( వార్డులు సంఖ్య: 32) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 15, బీజేపీ 2, ఇతరులు 1)
నర్సాపూర్ ( వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 5, బీజేపీ 4, ఇతరులు 0).
రామాయంపేట ( వార్డులు సంఖ్య:12) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 3, బీజేపీ 1, ఇతరులు 0)
తూప్రాన్ ( వార్డులు సంఖ్య: 16) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 4, బీఆర్ఎస్ 9, బీజేపీ 3, ఇతరులు 0).

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా: జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మున్సిపాలిటీలు కైవసం చేసుకుంది. కానీ నారాయణపేట మున్సిపాలిటీ మాత్రం బీజేపీ ఖాతాలో పడింది. ఇక అలంపూర్, అమరచింత మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. భూత్పూర్ ( వార్డులు సంఖ్య: 10) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 1, బీజేపీ 2, ఇతరులు 0).దేవరకద్ర ( వార్డులు సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 4, బీజేపీ1, ఇతరులు 1).కోస్గి ( వార్డులు సంఖ్య: 16) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 0, బీజేపీ 0, ఇతరులు 0).
మద్దూరు ( వార్డులు సంఖ్య: 16) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 9, బీఆర్ఎస్ 6, బీజేపీ 0, ఇతరులు 1).
మక్తల్ ( వార్డులు సంఖ్య: 15/16) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 0, బీజేపీ 3, ఇతరులు 0).
నారాయణపేట ( వార్డులు సంఖ్య: 24): బీజేపీ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 2, బీజేపీ 11, ఇతరులు 4)
అలంపూర్ ( వార్డులు సంఖ్య: 10): హంగ్ (కాంగ్రెస్ 5, బీఆర్ఎస్ 5 గెలుచుకుంది).గద్వాల్ ( వార్డులు సంఖ్య: 37) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 11, బీజేపీ 7, ఇతరులు 3).,అయిజ ( వార్డులు సంఖ్య: 20): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 13, బీజేపీ 0, ఇతరులు 0).,వడ్డేపల్లి ( వార్డులు సంఖ్య: 10): స్వతంత్రులు.. 8 వార్డుల్లో గెలుపొందారు. కాంగ్రెస్ (1), బీఆర్ఎస్ (1) గెలుపొందింది.,అమరచింత ( వార్డులు సంఖ్య: 10) : హంగ్ (కాంగ్రెస్ 3, బీఆర్ఎస్ 3, బీజేపీ 3, ఇతరులు 1),ఆత్మకూరు ( వార్డులు సంఖ్య: 10) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 1, బీజేపీ 3, ఇతరులు 0)., కొత్తకోట ( వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 3, బీజేపీ 1, ఇతరులు 1).,పెబ్బేరు ( వార్డులు సంఖ్య:12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 5, బీజేపీ 0, ఇతరులు 0).వనపర్తి ( వార్డులు సంఖ్య: 33) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 20, బీఆర్ఎస్ 8, బీజేపీ 2, ఇతరులు 3).కల్వకుర్తి ( వార్డులు సంఖ్య: 22) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 3, బీజేపీ 5, ఇతరులు 1).కొల్లాపూర్ ( వార్డులు సంఖ్య: 19) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 3, బీజేపీ 0, ఇతరులు 0).నాగర్‌కర్నూలు ( వార్డులు సంఖ్య: 24): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 18, బీఆర్ఎస్ 6, బీజేపీ 0, ఇతరులు 0).షాద్‌నగర్ ( వార్డులు సంఖ్య: 28) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 22, బీఆర్ఎస్ 4, బీజేపీ 4, ఇతరులు 5).కొడంగల్ ( వార్డులు సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 1, బీజేపీ 0, ఇతరులు 1).
ఆమనగల్ ( వార్డులు సంఖ్య: 15) : బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 1, బీఆర్ఎస్ 8, బీజేపీ 6, ఇతరులు 0).

ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ ( వార్డులు సంఖ్య: 30): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 13, బీజేపీ 0, ఇతరులు 5).,స్టేషన్ ఘన్‌పూర్ ( వార్డులు సంఖ్య: 18): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 5, బీజేపీ 0, ఇతరులు 0).,నర్సంపేట ( వార్డులు సంఖ్య: 30) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 21, బీఆర్ఎస్ 6, బీజేపీ 1, ఇతరులు 2).,వర్ధన్నపేట ( వార్డులు సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 5, బీఆర్ఎస్ 6, బీజేపీ 0, ఇతరులు 1).
పరకాల ( వార్డులు సంఖ్య: 22) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 6, బీజేపీ 3, ఇతరులు 0).
డోర్నకల్ ( వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 4, బీజేపీ 0, ఇతరులు 0).
కేసముద్రం ( వార్డులు సంఖ్య: 16) : హంగ్ (కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 8).,మహబూబాబాద్ ( వార్డులు సంఖ్య: 36): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 11, బీజేపీ 1, ఇతరులు 11).మరిపెడ ( వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 9, బీఆర్ఎస్ 5, బీజేపీ 0, ఇతరులు 1).తొర్రూర్ ( వార్డులు సంఖ్య: 16): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 9, బీజేపీ 0, ఇతరులు 0).భూపాలపల్లి ( వార్డులు సంఖ్య: 30) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 10, బీజేపీ 2, ఇతరులు 2).ములుగు ( వార్డులు సంఖ్య: 20): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 5, బీజేపీ 1, ఇతరులు 2). ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ..చొప్పదండి ( వార్డులు సంఖ్య: 14) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 1, బీజేపీ 3, ఇతరులు 0).హుజూరాబాద్ ( వార్డులు సంఖ్య: 30) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 8, బీజేపీ 5, ఇతరులు 1).జమ్మికుంట ( వార్డులు సంఖ్య: 30): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 12, బీజేపీ 4, ఇతరులు 4).ధర్మపురి ( వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 9, బీజేపీ 0, ఇతరులు 0).జగిత్యాల ( వార్డులు సంఖ్య: 50): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 23, బీఆర్ఎస్ 4, బీజేపీ 6, ఇతరులు 17).కోరుట్ల ( వార్డులు సంఖ్య: 33) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 18, బీఆర్ఎస్ 8, బీజేపీ 6, ఇతరులు 1).మెట్‌పల్లి ( వార్డులు సంఖ్య: 26) : బీజేపీ ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 6, బీజేపీ 10, ఇతరులు 4).
రాయికల్ ( వార్డులు సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 3, బీఆర్ఎస్ 3, బీజేపీ 5, ఇతరులు 1).సిరిసిల్ల ( వార్డులు సంఖ్య:39): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 27, బీజేపీ 5, ఇతరులు 1).వేములవాడ ( వార్డులు సంఖ్య: 28): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 5, బీజేపీ 8, ఇతరులు 2).మంథని ( వార్డులు సంఖ్య: 13) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 1, బీజేపీ 0, ఇతరులు 1).పెద్దపల్లి ( వార్డులు సంఖ్య: 36) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 27, బీఆర్ఎస్ 1, బీజేపీ 1, ఇతరులు 7).సుల్తానాబాద్ ( వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 1, బీజేపీ 1, ఇతరులు 1).ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రులు హవా చాటారు. ఏదులాపురం ( వార్డులు సంఖ్య: 32) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 24, బీఆర్ఎస్ 2, బీజేపీ 0, ఇతరులు 6).,కల్లూరు ( వార్డులు సంఖ్య: 20) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 7, బీజేపీ 0, ఇతరులు 1).,మధిర ( వార్డులు సంఖ్య: 22) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 18, బీఆర్ఎస్ 1, బీజేపీ 0, ఇతరులు 3).,సత్తుపల్లి ( వార్డులు సంఖ్య: 23) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 17, బీఆర్ఎస్ 6, బీజేపీ 0, ఇతరులు 0).వైరా ( వార్డులు సంఖ్య: 20) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 5, బీజేపీ 0, ఇతరులు 3).అశ్వారావుపేట ( వార్డులు సంఖ్య: 22) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 17, బీఆర్ఎస్ 2, బీజేపీ 1, ఇతరులు 2).ఇ÷-లలెందు ( వార్డులు సంఖ్య: 24) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 19, బీఆర్ఎస్ 3, బీజేపీ 0, ఇతరులు 2).ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇలావుంది. ఆదిలాబాద్ ( వార్డులు సంఖ్య: 49): బీజేపీ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 6, బీజేపీ 21, ఇతరులు 11).భైంసా ( వార్డులు సంఖ్య: 26): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 1, బీఆర్ఎస్ 2, బీజేపీ 13, ఇతరులు 3).ఖానాపూర్ ( వార్డులు సంఖ్య: 12): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 3, బీఆర్ఎస్ 4, బీజేపీ 4, ఇతరులు 1).నిర్మల్ ( వార్డులు సంఖ్య: 42): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 24, బీఆర్ఎస్ 2, బీజేపీ 13, ఇతరులు 3).ఆసిఫాబాద్ ( వార్డులు సంఖ్య: 20): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 9, బీజేపీ 0, ఇతరులు 4).కాగజ్ నగర్ ( వార్డులు సంఖ్య: 30): బీఆర్ఎస్ (కాంగ్రెస్ 9, బీఆర్ఎస్ 11, బీజేపీ 5, ఇతరులు 5).బెల్లంపల్లి ( వార్డులు సంఖ్య: 34) : హంగ్.. (కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 14, బీఆర్ఎస్ 1, బీజేపీ 5, ).
చెన్నూరు ( వార్డులు సంఖ్య: 18): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 4, బీజేపీ 2, ఇతరులు 1).
క్యాతనపల్లి ( వార్డులు సంఖ్య: 22): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 10, బీజేపీ 0, ఇతరులు 5).
లక్షెట్టిపేట ( వార్డులు సంఖ్య: 15): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 3, బీజేపీ 1, ఇతరులు 0).
రంగారెడ్డి జిల్లాలో చేవెళ్ల ( వార్డులు సంఖ్య: 18): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 4, బీజేపీ 3, ఇతరులు 0).ఇబ్రహీంపట్నం ( వార్డులు సంఖ్య: 24): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 13, బీజేపీ 2, ఇతరులు 1).
మొయినాబాద్ ( వార్డులు సంఖ్య: 26): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 7, బీజేపీ 4, ఇతరులు 5).
శంకర్‌పల్లి ( వార్డులు సంఖ్య: 15): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 9, బీఆర్ఎస్ 4, బీజేపీ 0, ఇతరులు 2).
పరిగి ( వార్డులు సంఖ్య: 18): హంగ్ ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 8, బీజేపీ 0, ఇతరులు 2).
తాండూర్ ( వార్డులు సంఖ్య: 36) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 19, బీఆర్ఎస్ 12, బీజేపీ 3, ఇతరులు 2).
వికారాబాద్ ( వార్డులు సంఖ్య: 34) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 11, బీజేపీ 4, ఇతరులు 3).
అలియాబాద్ ( వార్డులు సంఖ్య: 20) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 7, బీజేపీ 3, ఇతరులు 2).
మూడుచింతలపల్లి ( వార్డులు సంఖ్య: 24) : బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 9, బీఆర్ఎస్ 14, బీజేపీ 1, ఇతరులు 0).
ఎల్లంపేట ( వార్డులు సంఖ్య: 24): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 12, బీజేపీ 4, ఇతరులు 0).
ఉమ్మడి నిజామాబాద్‌లో ఆర్మూరు ( వార్డులు సంఖ్య: 36) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 19, బీఆర్ఎస్ 5, బీజేపీ 8, ఇతరులు 4).భీమ్‌గల్ ( వార్డులు సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 4, బీజేపీ 0, ఇతరులు 0).
బోధన్ ( వార్డులు సంఖ్య: 38) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 17, బీఆర్ఎస్ 5, బీజేపీ 3, ఇతరులు 13).
బాన్సువాడ ( వార్డులు సంఖ్య: 19) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 3, బీజేపీ 3, ఇతరులు 2).
బిచ్కుంద ( వార్డులు సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 2, బీజేపీ 0, ఇతరులు 0).
కామారెడ్డి ( వార్డులు సంఖ్య: 49) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 19, బీఆర్ఎస్ 10, బీజేపీ 18, ఇతరులు 2).
ఎల్లారెడ్డి ( వార్డులు సంఖ్య: 12): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 1, బీజేపీ 0, ఇతరులు 1). ఈఫలితాల అనంతరం హంగ్ ఏర్పడిన కొన్నిచోట్ల క్యాంప్ రాజకీయాలు మొదలయ్యాయి. 16న ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లను ఎన్నుకుంటారు.



## గద్వాల 'పుర'పోరులో అనూహ్య ఫలితాలు

### కాంగ్రెస్ పార్టీలో వర్గాలే హంగుకు కారణమా?

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి13(ప్రభాత ఉదయం)

మున్సిపల్ ఎన్నికలలో గద్వాల ఓటర్లు విలక్షణ తీర్పును ఇచ్చారు. ప్రచార ఆర్భాటాలు చేసిన నేతలకు షాక్ ఇచ్చారు. హేమాహేమీలను మట్టికరిపించారు. వారిపై వ్యతిరేకత ఉందని స్పష్టంగా కనపడుతోంది. గద్వాల మున్సిపల్ ఎన్నికలలో ప్రధాన రాజకీయ పార్టీల అంచనాలు తలకిందులయ్యాయి. గద్వాల్ మున్సిపాలిటీలలో ఫలితాలల్లో అధికార కాంగ్రెస్ పార్టీ బారీ కౌన్సిలర్ స్థానాలు కైవసం చేసుకుని పురపీఠం దక్కించుకుంటుందని అందరు ఊహించారు. అందరూ ఊహించని విధంగా ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బీఅర్ఎస్, బీజేపీ అభ్యర్థులను కూడా ఓడించడం విశేషం. ఫలితంగా గద్వాల మున్సిపాలిటిలో మొత్తం 37 వార్డులకు గాను అధికార కాంగ్రెస్ పార్టీ 16 వార్డులతో సరి పెట్టుకోవాల్సి వచ్చింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ 11వార్డులు, బీజేపీ 7వార్డులు, స్వతంత్రులు 2, ఎంఐఎం ఒక స్థానంలో విజయం సాధించారు. గద్వాల మున్సిపల్ లో మొత్తం 37వార్డులకు గాను 19స్థానాలు మ్యాజిక్ ఫిగర్ ఏ పార్టీ దక్కకపోవడంతో స్వతంత్రులను బుట్టలో వేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. గద్వాలలో మున్సిపల్ ఛైర్మన్ పీఠం దక్కించుకునేందుకు కాంగ్రెస్, బీఅర్ఎస్, బీజేపీ నాయకులు స్వతంత్ర అభ్యర్థులతో మంతనాలు జరిపి తమకు మద్దతు తెలుపాలని కోరుతున్నారు. ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులతో పాటు ఎంఐఎం అభ్యర్థి మద్దతు పలికితే కాంగ్రెస్ పార్టీ పీఠం దక్కించుకునే అవకాశాలున్నాయి. దీంతో గద్వాల మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేయడానికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి .

**తగ్గిన కాంగ్రెస్ ప్రాబల్యం**

గద్వాల పురపాలక సంస్థలో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రాబల్యం పూర్తిగా తగ్గింది. 37 డివిజన్లకుగాను 16 మంది కౌన్సిలర్ లు మాత్రమే కాంగ్రెస్ గెలుచుకోవడం కాంగ్రెస్ ప్రజాపాలన పై ప్రజా వ్యతిరేకత ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని చెప్పుకోవచ్చు.



## గద్వాల పుర ఎన్నికల్లో రీ కౌంటింగ్‌తో కుట్ర జరుగుతుంది

### 4 సార్లు రీ కౌంటింగ్ చేయడం ఏమిటి..?

**కౌంటింగ్ కేంద్రం దగ్గర బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి, ధర్నా**

**స్పోర్ట్స్ అథారిటీ మాజీ ఛైర్మన్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి డా.అంజనేయ గౌడ్**

**నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు**

**మాజీ మున్సిపల్ ఛైర్మన్ బీఎస్.కేశవ్**

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13(ప్రభాత ఉదయం)

గద్వాల జిల్లా కేంద్రంలోని గొనుపాడు చివరలో గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన మున్సిపాల్ ఎన్నికల కౌంటింగ్ లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు 8,23వ వార్డులలో 4 సార్లు రీ కౌంటింగ్ నిర్వహిస్తున్నారని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి,పోలింగ్ ఎదుట రోడ్డుపై బఠాయించి ధర్నా చేశారు.ఈ సందర్భంగా అక్రమాలకు పాల్పడిన ఆర్వో పై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున నినాదాల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రీ కౌంటింగ్ తో ఎమ్మెల్యే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు..గెలిచిన బిఆర్ఎస్ అభ్యర్థులకు గెలిచినట్లు ధ్రువీకరణ పత్రం ఇవ్వకుండా పదేపదే రీకౌంటింగ్ జరపడం రాజ్యాంగ విరుద్ధం అని అన్నారు.కౌంటింగ్ సెంటర్లో బిఆర్ఎస్ అభ్యర్థులను తక్షణమే బయటికి పంపించకపోతే జిల్లా బందుకు పిలుపునిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిసిల ఆత్మగౌరవంను తాకట్టు పెట్టిన 29 వార్డు కౌన్సిలర్..

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13(ప్రభాత ఉదయం)



గద్వాల మున్సిపాలిటి 29 వార్డు కౌన్సిలర్ గా గెలిచినా కరాటే సత్యం ఎన్నికల నామినేషన్ చివరి రోజు కాంగ్రెస్ పార్టీ భీఫాం అందజేసి, ఆ తర్వాత బీఫాం చెల్లకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. శుక్రవారం ఎన్నికల ఫలితాలల్లో విజయం సాధించిన ఆ సంతోషం లేకుండా పోయిందని బీసిలను అగౌర పరిచిన నాయకులకు మద్దతు తెలుపడం పట్ల పట్టణ ప్రజలు మండిపడుతున్నారు. తోటి బహుజన బిడ్డలు కూడు, నీళ్ళు మరచి బహుజన బిడ్డ గెలుపు కోసం కృషి చేస్తే ఎన్నికల నియమ నిబంధనలు ఉల్లంఘించి దొడ్డి దారిన ప్రవేటు వాహనంలో పోలీసులు దగ్గరుండి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఇంటికి తరలించడం పట్ల బహుజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు వాహనాల మధ్య భారీ కాన్వాయ్ మధ్య తరలించడం పట్ల పట్టణ ప్రజలు ముక్కు పై వేలు వేసుకున్నారు. ఇలాంటి ప్రజా స్వామ్యం ఎక్కడ చూడలేదనీ పట్టణ ప్రజలు చెవులు కోరుకొంటున్నారు.

# ముందే చెప్పాం.. సాధించి చూపించాం

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ఇది మా కానుక

కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు.. వారికి నా పాదాభివందనం..

బీఆర్ఎస్ కు ఓటేసిన ప్రజలకే ఈ విజయం అంకితం..

ప్రతి మున్సిపాలిటీని అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతాం..

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్ చెరు, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం):**

గత 12 సంవత్సరాలుగా పటాన్చెరు నియోజకవర్గంలో పరిధిలోని ప్రతి గ్రామం వార్డు డివిజన్ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్లామని,ఇందుకు అనుగుణంగానే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీలైన గడ్డపోతారం ,గుమ్మడిదల జిన్నారం ,ఇంద్రేశం, ఇస్నాపూర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అమూల్యమైన ఓటేసి గెలిపించిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను పటాన్ చెరు నియోజకవర్గం ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో తమ తీర్పు తో గట్టి గుణపాఠం చెప్పారని ఆయన ఎద్దేవా చేశారు. గత పదేండ్లలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకత్వంలో మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో నియోజకవర్గ వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించామని, నేటి ఫలితాలతో ప్రజలు బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను స్వాగతించారని రుజువైందన్నారు. పార్టీ గెలుపుకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు పాదాభివందనం చేస్తున్నట్లు తెలిపారు. గత రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గానికి ఒరిగిందేమీ లేదని, తాను స్వకష్టంతో సిఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని వివరించారు.తమను నమ్మి ఓటేసి ఘనవిజయాన్ని కట్టబెట్టిన ఐదు మున్సిపాలిటీల ప్రజానీకానికి,కృషి చేసిన కార్యకర్తలకు ఋణపడి ఉంటామని అన్నారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఐదు మున్సిపాలిటీల పరిధిలో ప్రజలకు కావలసిన అభివృద్ధి కార్యక్రమాలను శరవేగంగా కొనసాగిస్తానని హామీ ఇచ్చారు.



ఒకటవ వార్డు కౌన్సిలర్గా పాపయ్య గారి రవీందర్ రెడ్డి గెలుపొందినారు

## కొత్తకోట పుర పోరులో కాంగ్రెస్ విజయం

**కొత్తకోట, ఫిబ్రవరి 13(ప్రభాత ఉదయం)**



కొత్తకోట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం వార్డులు 15 ఉండగా కాంగ్రెస్ పార్టీ 10,భారాస పార్టీ 03,భాజపా పార్టీ ఒకటి,స్వతంత్ర అభ్యర్థి ఒక స్థానం కైవసం చేసుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు పీ. రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ 63 ఓట్ల మెజార్టీ తో గెలుపొందారు. 2వ వార్డు అబ్దుల్ నబీ, స్వతంత్ర అభ్యర్థి 10 ఓట్ల మెజార్టీ తో గెలిచారు. 3వ వార్డు మురళీయాదవ్ కాంగ్రెస్ 130 ఓట్ల మెజార్టీ తో విజయం సాధించారు. 4వ వార్డు తిరుపతి, భారాస 103 ఓట్ల మెజార్టీ తో గెలుపు,5వ వార్డు ఎం. మంజుల భారాస 67 ఓట్ల మెజార్టీ తో గెలుపు వరించింది.6వ వార్డు - జె. అఖిల, కాంగ్రెస్ పార్టీ, 98 ఓట్ల మెజార్టీ తో గెలుపు.7వ వార్డు - పీ.గాయత్రి, భాజపా , 75 ఓట్ల మెజార్టీ తో గెలుపు.8వ వార్డు - బి. చంద్రకాంత్, కాంగ్రెస్ పార్టీ 39 ఓట్ల మెజార్టీ తో గెలుపు.9వ వార్డు పీ.అరుణ కాంగ్రెస్ పార్టీ 360 ఓట్ల మెజార్టీ తో గెలుపు.10వ వార్డు సంజీవ కాంగ్రెస్ పార్టీ,129 ఓట్ల మెజార్టీ తో గెలిచారు.11వ వార్డు సుధా కాంగ్రెస్ పార్టీ 351 ఓట్ల మెజార్టీ ,12వ వార్డు అజ్మత్ ఖాతన్ కాంగ్రెస్ పార్టీ 141 ఓట్ల మెజార్టీ తో 13వ వార్డు సునీతపల్లవి, కాంగ్రెస్ 251 ఓట్ల మెజార్టీ,14వ వార్డు భోయేజ్ కాంగ్రెస్ పార్టీ 502 ఓట్ల మెజార్టీ తో గెలుపు,15వ వార్డు అయ్యన్న, భారాస పార్టీ 117 ఓట్ల మెజార్టీ తో గెలుపొందారు.

**దేవరకద్ర నియోజకవర్గం మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం.**

ఎమ్మెల్యే జియంఆర్ నాయకత్వానికి, అభివృద్ధికి పట్టం కట్టిన భూత్పూర్, కొత్తకోట, దేవరకద్ర మున్సిపాలిటీల ప్రజానీకం.

3 మున్సిపాలిటీలోని మొత్తం వార్డులు : 37.
కాంగ్రెస్ గెలుపొందిన వార్డులు : 23 +1 రెబల్ మొత్తం 24 వార్డులు.
బిఆర్ఎస్ గెలుపొందిన వార్డులు : 8 వార్డులు.
బీజేపీ గెలుపొందిన వార్డులు : 4 వార్డులు.
కొత్తకోట : మొత్తం 15 సీట్లు.
కాంగ్రెస్ : 10 సీట్లు. బి ఆర్ ఎస్: 3 సీట్లు. బీజేపీ : 1 సీటు.
ఇండిపెండెంట్ : 1 సీటు.
దేవరకద్ర : మొత్తం 12 సీట్లు.
కాంగ్రెస్ 06 / కాంగ్రెస్ రెబల్ 01. మొత్తం 7 సీట్లు.
బి ఆర్ ఎస్: 4 సీట్లు. బీజేపీ : 1 సీటు.
భూత్పూర్ : మొత్తం10 సీట్లు.
కాంగ్రెస్ : 7 సీట్లు. బిఆర్ఎస్: 1 సీటు. బిజెపి: 2 సీట్లు.

## చేర్యాల మున్సిపల్ 'పీఠం' పై కారు

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం)**

జనగామ నియోజక వర్గంలోని చేర్యాల మున్సిపల్ ఎన్నికల్లో చేర్యాల మున్సిపల్ 'పీఠం' పై కారు పట్టు సాధించింది. ఈ రెండవ సాధారణ ఎన్నికల ఫలితాలలో చేర్యాల మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులకు గాను శుక్రవారం ఫలితాలు వెలువడ్డాయి. చేర్యాల పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ బాయ్స్ కళాశాలలో ఫలితాలు లెక్కింపు ప్రారంభించగా ఒక్కటి, రెండు రౌండ్ ఫలితాల్లో ఉత్కంఠ భరితంగా కొనసాగి 5 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందగా, 7 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిచి మున్సిపల్ పీఠాన్ని దక్కించుకున్నారు. చేర్యాల మున్సిపల్ కౌన్సిలర్లుగా గెలుపొందిన అభ్యర్థులు వీరే... 1వ వార్డు ఒగ్గు వెంకటమ్మ - కాంగ్రెస్, 2వ వార్డ్ కమలాపురం గీతాంజలి - బిఆర్ఎస్, 3వ వార్డు కొమ్ము రాజేశ్వరి - కాంగ్రెస్, 4వ వార్డు నిమ్మ సుప్రజ - బిఆర్ఎస్, 5వ వార్డు వెలుగల దుర్గయ్య - కాంగ్రెస్, 6వ వార్డు ముత్యాల అరుణ - బిఆర్ఎస్, 7వ వార్డు పోతుగంటి ప్రసాద్ - కాంగ్రెస్, 8వ వార్డు బుదరి సురేష్ - బిఆర్ఎస్, 9వ వార్డు వీర బత్తిని సదానందం - బిఆర్ఎస్,10వ వార్డు మేడిశెట్టి ఉమ - బిఆర్ఎస్,11వ వార్డు ఎండి.ఇజాజ్ హమ్మద్ - బిఆర్ఎస్,12వ వార్డు షరీఫా బేగం కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పట్టణంలో వేరు వేరుగా బాణా సంచాను టపాసులు కాలుస్తూ గెలుపు సంబరాలు జరుపు కున్నారు.




అవగహన కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

## లింగాల గణపురంలో ఎస్సీ, ఎస్టీ హబ్ అవగాహన కార్యక్రమం

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13(ప్రభాత ఉదయం):**

జిల్లాలోని లింఘాల ఘనపూర్ మండల పరిషత్ కార్యాలయం,లో శుక్రవారం నేషనల్ ఎస్సి, ఎస్టీ హబ్ పై అవగాహన కార్యక్రమం జిల్లా పరిశ్రమల కేంద్రం వ్యవస్థాపకత అభివృద్ధి కేంద్రం వారి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శివకృష్ణ ఠాగూర్, ఎంపీడీవో శివశంకర్ రెడ్డి హాజరయ్యారు. ఎంపీడీవో శివశంకర్ రెడ్డి, జనరల్ మేనేజర్ జిల్లా పరిషత్ కేంద్రం శివకృష్ణ ఠాగూర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర పథకాలను ఎస్సీ, ఎస్టీలు ఉపయోగించుకొని ప్రయోజనాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఈడీసీ మేనేజర్ చీటూరి సతీష్ అధ్యక్షత వహించగా, వక్తలుగా నల్ల అశోక్, గడ్డం మనోజ్ కుమార్ పాల్గొన్నారు. నల్ల అశోక్ వ్యవస్థాపకత అభివృద్ధి, వ్యాపార నైపుణ్యాలు, స్వయం ఉపాధి అవకాశాలపై విస్తృతంగా వివరించారు. గడ్డం మనోజ్ కుమార్ నేషనల్ ఎస్సి, ఎస్టీ హబ్ పథకం లక్ష్యాలు, ప్రయోజనాలు, ఎస్సీ, ఎస్టీ యువతకు అందుబాటులో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ వద్లురి పిలిఫ్, మండలంలోని ఎస్సీ, ఎస్టీ యువకులు, సర్పంచులు పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల గురించి అవగాహన పొందారు. దీని ద్వారా యువతలో వ్యవస్థాపకతపై ఆసక్తి పెంపొందించడం, ప్రభుత్వ పథకాల సద్వినియోగం చేసుకోవడానికి మార్గనిర్దేశం చేశారు.




## గద్వాల మున్సిపల్‌లో హంగ్

మూడు పార్టీలకు అవకాశం

చైర్మన్ పీఠం కోసం ఉత్కంఠ పోరు!

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13(ప్రభాత ఉదయం)**

గద్వాల మున్సిపల్ ఎన్నికల ఫలితాలు హంగ్ పరిస్థితికి దారితీశాయి. ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో చైర్మన్ పీఠం కోసం రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి.


**పార్టీ వారీ ఫలితాలు**

కాంగ్రెస్ 16 స్థానాలు, బి ఆర్ ఎస్ 11 స్థానాలు, బీజేపీ 7 స్థానాలు,

ఇండిపెండెంట్లు ఉ 2 స్థానాలు.ఒకవేళ ఇద్దరు ఇండిపెండెంట్ లు కాంగ్రెస్ కు మద్దతు పలికితే... ఆ పార్టీ బలం 18 కి చేరుకుంటుంది. పార్టీ ఆదేశిస్తే పార్లమెంట్ సభ్యులు మల్లు రవి తన ఓటును గద్వాలలో ఉపయోగించుకోవచ్చు. దీనితో 19 ఓట్లతో కాంగ్రెస్ చైర్మన్ పీఠం దక్కించుకునే అవకాశం ఉన్నది. ఇక ఎమ్మెల్యే ఓటు వినియోగంపై అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. చట్టపరమైన ఇబ్బందుల మధ్య ఓటు వేయాలో వద్దో నిర్ణయించుకోలేని పరిస్థితి. ఎలా చేసిన ఇక్కట్లు తప్పేటట్లు కనపడడం కనపడటం లేదు. అదే సమయంలో టిఆర్ఎస్, బిజెపి పార్టీలు కూడా ఉమ్మడిగా చైర్మన్ అభ్యర్థిని నిర్ణయించుకొని గెలిపించుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.ఈ రెండు పార్టీలు కలిసి మున్సిపల్ పీఠం దక్కించుకోవాలని నిర్ణయించుకుంటే సంఖ్యలు ఇలా ఉంటాయి:బి ఆర్ ఎస్ ఉ 11,బీజేపీ ఉ 7,బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీలు ఉ 3,( చల్ల వెంకట్రామిరెడ్డి, నవీన్ రెడ్డి, వాణి దేవిలకు ఓటు వినియోగించుకునే అవకాశం ఉన్నది)బీజేపీ ఎమ్మెల్సీ ఏబీఎన్ రెడ్డి ఇలా ఉమ్మడిగా మొత్తం ఉ 22 ఓట్లు పొందే అవకాశం ఉన్నది .పై సమీకరణ అమలైతే చైర్మన్ పీఠం వారి ఉమ్మడి ఖాతాలో పడే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

**కీలక అంశాలు**

ఇరు పార్టీల మధ్య స్పష్టమైన అవగాహన అవసరం. గెలిచిన కౌన్సిలర్లు అధికార పార్టీ వైపు వెళ్లకుండా జాగ్రత్త పడాలి. విప్ జారీ చేసి ఓటింగ్ రోజు ఎవరూ గైర్హాజరు కాకుండా చూసుకోవాలి.అసలు ట్విస్ట్ 16వ తేదీన! ఈ నెల 16న జరగబోయే చైర్మన్ ఎన్నికలో ఏం జరుగుతుందో అనే ఆసక్తి నెలకొంది. రాజకీయంగా ఉత్కంఠభరిత పరిస్థితుల్లో గద్వాల మున్సిపల్ పీఠం ఎవరికి దక్కుతుందో చూడాలి.



## జిన్నారంలో కాంగ్రెస్ కౌన్సిలర్లుగా దంపతుల ఘనవిజయం

**పటాన్ చెరు,ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం):**

మున్సిపల్ ఫలితాలు వెలువడిన నేపథ్యంలో జిన్నారం మున్సిపల్ ఎన్నికల్లో అరుదైన విజయం నమోదైంది. కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల బరిలోకి దిగిన దంపతులు వడ్డే కృష్ణ, వడ్డే లక్ష్మి తమ వార్డుల్లో విజయం సాధించి సత్తా చాటారు. 7వ వార్డులో కృష్ణ 129 ఓట్ల మెజారిటీతో గెలవగా, 8వ వార్డులో ఆయన భార్య లక్ష్మి 361 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఈ జంట విజయంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించాయి.



## హైదరాబాద్‌పైనా కాషాయ జెండా ఎగరేస్తాం: బండి

**కరీంనగర్, ఫిబ్రవరి 13(ప్రభాత ఉదయం):**

వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో హైదరాబాద్‌పై కాషాయ జెండా ఎగరవేస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఓవైసీ కళ్లలో ఆనందం కోసమే జీహెచ్ఎంసీని ముక్కల చేశారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి పాలిట అదే మరణ శాసనం కాబోతోందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీ 30 డివిజన్లను కైవసం చేసుకుంది. దీనిపై కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. తెలంగాణలో తొలిసారి కరీంనగర్ కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగరేశామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు పట్టించుకో లేదన్నారు. కాంగ్రెస్‌తో సంసారం చేస్తూ బీఆర్ఎస్‌కు కన్ను కొడుతున్న ఎంఐఎంను ప్రజలు చెంప చెళ్లుమన్పించారని చెప్పారు. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా కరీంనగర్‌ను అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.

## క్యాంపు రాజకీయాల నేపథ్యంలో.... ఇస్నాపూర్‌లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య ఘర్షణ

ఇండిపెండెంట్ అభ్యర్థుల తరలింపు కోసం ఇరువర్గాల పోటీ

**పటాన్ చెరు, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం):**

మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో క్యాంపు రాజకీయాలు మొదలైన సమయంలో కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని 26 వార్డులలో కాంగ్రెస్ 10, బిఆర్ఎస్ 12, ఇండిపెండెంట్లు 4 స్థానాల్లో విజయం సాధించారు. దీంతో ఏ పార్టీకి సంపూర్ణ మెజారిటీ రాలేదు. దీంతో నలుగురు ఇండిపెండెంట్లు మద్దతు కీలకం కానుంది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ క్యాంపు లో ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి చేరగా,బిఆర్ఎస్ పార్టీ ముగ్గురు ఇండిపెండెంట్లను క్యాంపుకు తరలిస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ అడ్డుకోవడంతో తోపులాట చోటుచేసుకుంది. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు స్వల్ప లాఠీ ఛార్జీ చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకు వచ్చేందుకు అన్ని కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు.



# కోస్గిలో మున్సిపల్ ఎన్నికల్లో హస్తం స్వీప్



విజయం సాధించిన కౌన్సిలర్ అభ్యర్థి నాగులపల్లి నరేందర్



పూర్తిగా స్థానాలను కైవసం చేసుకున్న కోస్గి మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన కౌన్సిలర్లు




ఎన్నికైన పత్రాలను అధికారం నుంచి స్వీకరిస్తున్న అభ్యర్థి

**కోస్గి, ఫిబ్రవరి 13(ప్రభాత ఉదయం)**

సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిత్యం వహిస్తున్న కోడంగల్ నియోజకవర్గం లో పురపాలక ఎన్నికల్లో గణ విజయంతో కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. నియోజకవర్గంలోని కోస్గి మున్సిపాలిటీ స్థానాన్ని 16 వార్డుల్లో పూర్తిగా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మున్సిపాలిటీలో నాగులపల్లి నరేందర్ మంచి విజయం సాధించారు. చైర్మన్ స్థానం కోసం పోటీ ఉండగా నాగులపల్లి నరేందర్ ను ఎన్నుకుంటారని స్థానికులు భావిస్తున్నారు.కొడంగల్ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి నాయకత్వంలో గత రెండేళ్లలో చేసిన అభివృద్ధిని చూసి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని నరేందర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతిరెడ్డి నేతృత్వంలో ప్రజలకు మరిన్ని సేవలు చేస్తూ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళ్తామని నరేందర్ వెల్లడించారు.

# జనగామలో హంగ్..

### జనగామ మున్సిపాలిటీ ఫలితాల్లో ఫిఫ్టీ ఫిఫ్టీ
### చైర్మన్ పీఠానికి మ్యాజిక్ ఫిగర్ 16
### మున్సిపల్ చైర్మన్ ఎన్నిక పై ఉత్కంఠ
### కీలకంగా మారిన ఇండిపెండెంట్లు
### ఖాతా తెరవని కమలం పార్టీ

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం)**



జనగామ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు ఆసక్తికరంగా మారాయి. జనగామ మున్సిపాలిటీలో మొత్తం 30 వార్డుల ఫలితాల్లో బీఆర్ఎస్ పార్టీ 13 వార్డుల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ 12 వార్డుల్లో గెలుపొందగా, ఒక సీపీఎం అభ్యర్థి, నలుగురు ఇండిపెండెంట్లు విజయం సాధించారు. దీంతో మున్సిపాలిటీలో స్పష్టమైన మెజారిటీ ఏ పార్టీకి రాకపోవడంతో మున్సిపల్ చైర్మన్ ఎన్నిక పై ఉత్కంఠత నెలకొంది. 02, 04, 06, 10, 12, 14, 16, 19, 22, 25, 27, 30 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. 2వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి రామగల్ల విజయ్, 3వ వార్డులో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సీపీఎం అభ్యర్థి బూడిద జ్యోతి గెలుపొందారు. 4వ వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థి మంత్రి సుమలత శ్రీశైలం, 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుక్క భరద్వాజ్, 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రజని నీరటి, 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంగ ఉమ, 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అండాలు తిరువైప్పడి, 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడమంచి సుశీల, 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనిత దోర్నాల, 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడకంచి బాలమణి శ్రీనివాస్, 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాముకుంట్ల ప్రసాద్ కుమార్, 27వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెంచారపు కరుణాకర్ రెడ్డి, 30వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆరుట్ల నర్సింహా రెడ్డి గెలుపొందారు. 01, 07, 09, 11, 13, 17, 18, 20, 21, 24, 26, 28, 29 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. 1వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి సజ్జ దుర్గాప్రసాద్, 7వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి సాజిద్ కమర్, 09వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గునిగంటి వెన్నెల, 11వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి ఎనగందుల అనూష, 13వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి పానుగంటి సువార్త, 17వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి ఉడుగుల కిష్టయ్య, 18వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి గోపగాని సుగుణాకర్ గౌడ్, 20వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి దామెర రాజు, 21వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి మామిడాల రజిత రాజు, 24వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి గంగరబోయిన అనిత, 26వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి సేవెళ్ల మధుసూదన్, 28వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి హఫీజ్ ఫాతిమా, 29వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి ముస్త్యాల మౌనిక దయయాకర్ గెలుపొందారు. 5వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి మిద్దెపాక భాస్కర్, 8వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి సందుపట్ల మంజుల, 15వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి మారబోయిన పాండు, 23వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి భూష పర్వతాలు విజయం సాధించి కీలక స్థానాల్లో నిలిచారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సీపీఎం అభ్యర్థి 3వ వార్డులో గెలుపొందడం కూడా ప్రత్యేకంగా నిలిచింది. మొత్తం ఫలితాల్లో బీఆర్ఎస్ 13, కాంగ్రెస్ 12, సీపీఎం 01, ఇండిపెండెంట్లు 04 స్థానాలు దక్కించుకున్నారు. మెజారిటీకి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 16 కాగా, ఏ పార్టీకి అది రాకపోవడంతో ఇండిపెండెంట్ల మద్దతు కీలకంగా మారింది. మొత్తం 30 వార్డులు కాగా మ్యాజిక్ ఫిగర్ 16 స్థానాలు ఎవరికీ రాకపోవడంతో ప్రస్తుతం హంగ్ పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితిలో ఇండిపెండెంట్లు కీలకంగా మారారు. జనగామ మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో ఎవరి వైపు ఇండిపెండెంట్లు మొగ్గుచూపుతారన్నది ఆసక్తికరంగా మారింది. ఇరు పార్టీలు ఇప్పటికే మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నాలు ప్రారంభించి క్యాంపులు నిర్వహిస్తున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలతో జనగామ మున్సిపాలిటీలో రాజకీయ పరిణామాలు మరింత ఉత్కంఠగా మారాయి. జనగామ మున్సిపాలిటీలో 30 వార్డులలో పోటీలో ఉన్న బిజెపి ఖాతా తెరవని కమలం పార్టీగా మిగిలింది.

# డబుల్ బెడ్ రూం ఇండ్లలో నివసించకపోతే రద్దు

## అర్హులైన ఇతరులకు కేటాయింపు.. హౌసింగ్ కార్పొరేషన్ ఎండి విపి గౌతం స్పష్టీకరణ






**పటాన్ చెరు, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం):**

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో లబ్ధిదారులు నివసించక పోతే, వాటి కేటాయింపు ను రద్దు చేసి అర్హులైన ఇతరులకు మంజూరు చేస్తామని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి. పి. గౌతమ్ స్పష్టం చేశారు. వివిధ దశల్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన పటాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గం లోని పలు డబుల్ బెడ్ రూమ్ కాలనీ లను సందర్శించి, పనుల పురోగతిని సమీక్షించారు. హౌసింగ్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ ఎం.చైతన్య కూమార్, సంగారెడ్డి ప్రాజెక్టు డైరక్టర్ సి. చలపతి రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవీందర్, డి.నర్సయ్య తదితరులతో కలిసి కర్దనూరు, పోచారం, అమీన్ పూర్, రామేశ్వరం బండ తదితర ప్రాంతాల్లో పర్యటించి ఆయా కాలనీల్లోని స్థితిగతులను పరిశీలించి తెలుసుకున్నారు. తొలుత కర్దనూనూర్ లో సుమారు 9 ఎకరాల విస్తీర్ణం లో దాదాపు రూ. 140 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న కాలనీ లోని పనులన్నీ నెల రోజుల్లో పూర్తి చేసి నివాస యోగ్యంగా తీర్చిదిద్దాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు. ఇక్కడ ప్రధానంగా మౌలిక వసతుల పనులు మాత్రమే మిగిలి ఉన్నందున, వాటన్నిటిని పూర్తి చేసి, వచ్చే నెలలో లబ్దిదారులకు కేటాయించేలా చూడాలన్నారు. శంకరపల్లి ప్రధాన రహదారిలో, అవుటర్ రింగ్ రోడ్డుకు అత్యంత సమీపంలో ఉన్న ఈ కాలనీ మంచి ల్యాండ్ మార్క్ గా రూపొందుతుందని,కాలనీలో మెరుగైన వసతులతో పాటు, ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చూడాలని సూచించారు. మొదటి ఫేస్ లో పూర్తి చేసి లబ్ధిదారులకు కేటాయించిన 540 ఇండ్ల కాలనీని ఆకస్మికంగా తనిఖీ చేసి, లబ్ధిదారులే నివసిస్తున్నారా, లేదా అన్న అంశం పై సమాచారాన్ని తెలుసుకున్నారు. ఇక్కడ చాలామంది నివసించటం లేదని, వారు రాకుంటే రద్దు చేస్తామని స్పష్టం చేస్తూ, ఇకపై ఆకస్మికంంగా తనిఖీ లు చేస్తామన్నారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ, వెల్ఫేర్ అసోసియేషన్ వారు సీసీ కెమెరా లు ఏర్పాటు చేసుకుని, సెక్యూరిటీ సిబ్బందిని కూడా నియమించుకోవడం పట్ల అభినందించారు. ఆయ బ్లాక్ లో ఏ ఫ్లాట్ లో ఎవరు ఉంటున్నారన్న లిస్టును కూడా ఏర్పాటు చేసుకోవడాన్ని ప్రశంసిస్తూ,ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన ఇండ్లలో నివసించకుండా కేవలం తాళాలు వేసుకుని, లేదా అద్దెకు ఇవ్వడం వంటి చర్యలకు పాల్పడితే కఠింగా వ్యవహరించనున్నామని ఎండి గౌతం పేర్కొన్నారు. ఇదే విషయాన్ని బల్డింగ్ అసోసియేషన్ సభ్యులందరికీ గట్టిగా చెప్పాలని, ఇప్పటికే ఈ కాలనీల్లో నివసించని వారి వివరాలను తెలుసుకున్నామని, ఇకపై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి, ఇండ్లలో ఉండని వారికి ఇండ్లను రద్దు చేస్తామని అన్నారు. అనంతరం పోచారంలో మూడు ఎకరాల విస్తీర్ణంలో సుమారు 62 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 720 ఇండ్ల నిర్మాణపు పనులను పరిశీలించారు. ఈ పనులన్నీ వచ్చే నెలలో పూర్తి కానున్న నేపథ్యంలో, పాఠశాలలు, అంగన్ వాడీ సెంటర్, కమ్యూనిటీహాల్ వంటివి కూడా నిర్మించాలని అధికారులకు సూచించారు. అనంతరం అమీన్ పూర్ లో ప్రాంతంలో ఇప్పటకే లబ్ధిదారులకు కేటాయించినడబుల్ బెడ్ రూం కాలనీలో విస్తృతంగా పర్యటించి, నిర్మాణంలో ఉన్న ఇండ్ల పనులపై సమీక్షించారు. ముఖ్యంగా ఎంతో సుందరంగా, ప్రతి వీధిలోను ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా పచ్చని మొక్కలు, పాఠశాల వంటివి ఏర్పాటు చేసినప్పటికీ ఇంకా అనేక మంది ఇక్కడ నివాస ముండకుండా వేరే చోట ఉంటున్నారంటూ స్థానికులు చెప్పారు. దీనిపై స్పందిస్తూ, ఇండ్ల కేటాయించిన వారికి ఇక్కడి నివాసం ఉండటానికి ఇష్టపడకపోతే, రద్దు చేసి, ఇండ్లు కావాలని వేచి చూస్తున్న ఇతర పేదలకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని అందరికీ అర్థం అయ్యేలా నోటీసు బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రామేశ్వరం బండ లోని జెఎన్ ఎన్ యుఆర్ ఎం కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.



ఎనికెపల్లి వార్డ్ కౌన్సిలర్‌గా ఎన్నికైన బిజెపి అభ్యర్థి ప్రభాకర్ యాదవ్‌ను సన్మానిస్తున్న రాజేంద్రనగర్ బిజెపి నాయకులు

# మొయినాబాద్ 9 వార్డ్ కౌన్సిలర్‌గా ప్రభాకర్ యాదవ్ విజయం

### బిజెపి కౌన్సిలర్‌గా విజయం సాధించిన ప్రభాకర్ యాదవ్ ను సన్మానించిన రాజేంద్రనగర్ బిజెపి నాయకులు


**మొయినాబాద్, ఫిబ్రవరి 13(ప్రభాత ఉదయం)**

మొహీనాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డు (ఎనికె పల్లి) కౌన్సిలర్ గా బిజెపి అభ్యర్థి ప్రభాకర్ యాదవ్ విజయం సాధించారు. శుక్రవారం విజయం సాధించిన కౌన్సిలర్ ప్రభాకర్ యాదవను రాజేంద్రనగర్ బిజెపి నాయకులు శాలువాతో ఆయన స్వగృహములో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. బిజెపి రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మొయినాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు వెల్లడించడం జరిగింది అందులో 9 వ వార్డ్ యంకపల్లి గ్రామం బీజేపీ అభ్యర్థి మోదిగొండ ప్రభాకర్ యాదవ్ ను సన్మానించారు. మొయినాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమం మాపై నమ్మకం తో ప్రచారం భాధ్యత అప్పగించి రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజభూపాల్ గౌడ్ , మల్లేష్ యాదవ్,ప్రభాకర్ రెడ్డి కి నాతో పాటు ప్రచారంలో పాల్గొన్న నాయకులకు ధన్యవాదములు తెలిపారు . కౌన్సిలర్ ప్రభాకర్ యాదవ్ ను సన్మానించిన వారిలో బిజెపి మహిళా మార్చ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితారెడ్డి, బిజెపి రాజేంద్రనగర్ డివిజన్ నాయకులు హరికిషన్ జి,సోల్కర్ రెడ్డి, బండారు బాలకృష్ణ,జనరల్ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి,మల్లేష్ చారి, శ్రీనివాస్ రెడ్డి,అంబిక,పద్మావతి, విజయ్ యాదవ్,అల్లి శివ,సుధాకర్ రెడ్డి,షేక్ భాషా తదితరులు ఉన్నారు.

# భర్తను సస్పెండ్ చేసిన...పట్టుదలతో గెలిచిన బిఆర్ఎస్ కౌన్సిలర్ గీతాంజలి...!

### అంబేద్కర్ ఆశయాలతో ధైర్యంతో ముందుకు సాగిన గీతాంజలి...!!

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13 (ప్రభాత ఉదయం):**



జనగామ నియోజకవర్గం, చేర్యాల మున్సిపాలిటీ 2వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పై 223 ఓట్ల మెజారిటీతో ... గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి కమలాపురం గీతాంజలి. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున గీతాంజలి పోటీ చేస్తుందని... ఆమె భర్తను పోలీస్ కానిస్టేబుల్ విధుల నుండి సస్పెండ్ చేసిన... కాంగ్రెస్ ప్రభుత్వం..? గీతాంజలి భర్త సస్పెండ్ అయిన కూడా అంబేద్కర్ సిద్ధాంతంతో... వెనుకడుగు వేయకుండా... నా భర్త కానీ నేను కానీ ఎవరికీ అన్యాయం చేయలేదని, నా భర్త నిజాయితీగా పని చేస్తున్నాడని అంటూ... 2వ వార్డు ప్రజలే నా దేవుళ్ళని నమ్ముతూ, న్యాయం తప్పకుండా గెలుస్తుందని ఆశతో ఎలక్షన్ల ప్రచారంలో ముందుకు సాగింది. చివరకు శుక్రవారం వెలువడిన ఫలితాల్లో ఘన విజయం సాధించిన గీతాంజలి. మన వద్ద ఎలాంటి తప్పు లేనప్పుడు పట్టుదలతో ఏదైనా సాధించవచ్చునని ఎన్నికల్లో కౌన్సిలర్ గా గెలిచి నిరూపించిన గీతాంజలి.



# ప్రశాంతంగా ఎన్నికల లెక్కింపు ప్రక్రియ

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13(ప్రభాత ఉదయం):**

జిల్లా లోని జనగామ, స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు సరళి విజయవంతంగా శుక్రవారం ముగిసిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.స్టేషన్ఘన్పూర్ 18 వార్డులకు, జనగామ మున్సిపాలిటీ లో 30 వార్డులకు జరిగిన ఎన్నికలు, కౌంటింగ్ సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుటకు కృషిచేసిన జిల్లా యంత్రాంగాన్ని కలెక్టర్ అభినందించారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు జనగామ మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు బీఈడీ కాలేజ్ హైదరాబాదు రోడ్డు లో అలాగే స్టేషన్ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ఓట్ల లెక్కింపు పల్లగుట్ట క్రాస్ రోడ్డులో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, కాలేజ్ నందు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు సాధారణ అబ్జర్వర్ నరసింహారెడ్డి ,జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అలాగే అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ పర్యవేక్షణలో కౌంటింగ్ సరళి పారదర్శంగా , నిష్పక్షపాతంగా ముగిసింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా నిర్వహించుటకు జనగామ మున్సిపాలిటీలో 30 టేబుల్స్ అలాగే స్టేషన్ఘన్పూర్ లో 18 టేబుల్స్ ఏర్పాటు చేసి కౌంటింగ్ సూపర్వైజర్లను, అసిస్టెంట్ కౌంటింగ్ సూపర్వైజర్లను నియమించారు. ఓట్ల లెక్కింపు పూర్తి అయిన పిదప గెలుపొందిన అభ్యర్థులకు అధికారులు ఎన్నికైనట్లు ధ్రువ పత్రాలను అందించారు. కౌంటింగ్ పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేసి, డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసిపి పండరి చేతన్ నితిన్ ఇతర ఉన్నత పోలీసు అధికారులు పర్యవేక్షించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయినందున బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూములలో భద్రపరచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608